మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 132  శనివారం  01 - 11 - 2025  పేజీలు: 8  వెల: 4

## తుఫాను ప్రాంతాల పర్యటన.. రైతులకు భరోసా



2లో..



## అభివృద్ధి దిశగా భారత్



మన గళం, కేవాడియా (గుజరాత్): దేశ అభివృద్ధి పథంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గుజరాత్‌లోని కేవాడియాలో నిర్వహించిన "రాష్ట్ర ఏకతా దినోత్సవ" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, దేశ ప్రజల ఐక్యత, సమగ్రత, అభివృద్ధి పట్ల బాధ్యత గురించి ప్రస్తావించారు. "మన దేశ భవిష్యత్తు మన కృషిపైనే ఆధారపడి ఉంది. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తే, 'వికసిత భారత్' స్వప్నం కచ్చితంగా సాకారమవుతుంది" అని మోడీ తెలిపారు. ప్రధాని మాట్లాడుతూ, "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్

2 లో..

## సహకార సంస్థల బలోపేతానికి కృషి



- ఎంపీ బస్తిపాటి నాగరాజు

మనగళం, కర్నూలు సిటీ : సహకార సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. కర్నూలు నగరంలోని పశు వైద్యశాలలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ కు ఎంపీ హాజరయ్యారు. ముందుగా దేశ తొలి హోమ్ మంత్రి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్ తో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సహకార సంస్థల బలోపేతం, రైతుల సంక్షేమం పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. జిల్లాలో కొర్రలు,అరికెలు, సాములు వంటి పంటలను రైతులు అధికంగా సాగు చేసే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించడం తో పాటు వాటిని డీసీఎంఎస్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోబోతుందని తెలిపారు. ఆ దిశగా రైతులు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎస్ఓ వెంకట కృష్ణుడు, జిల్లా సహకార అధికారి చెన్నమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపక దారుల సహకార సంఘం చెర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



### భగవద్గీత అవమానంపై

## రాజాసింగ్ ఆగ్రహం

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై చర్యలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు విజ్ఞప్తి

మన గళం, హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీకి చెందిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన భగవద్గీత వ్యాఖ్యలపై తెలంగాణ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భగవద్గీత, హిందూ ధర్మాన్ని అవమానించేలా వ్యాఖ్యానించడం అసహ్యకరమని ఆయన ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన వీడియోలో రాజాసింగ్ మాట్లాడుతూ, "ఎంఎస్ రాజు బుద్ధిలేని వ్యక్తి. హిందూ ధర్మంపై ఇలాంటి మాటలు మాట్లాడే హక్కు

2 లో..

### తెలంగాణలో కొత్త మంత్రి

## అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం



- సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడం విశేషం
- క్రీడల నుంచి రాజకీయాలకు అజారుద్దీన్ కొత్త ఇన్నింగ్స్

మన గళం, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ వేదికపై ఈ రోజు ఒక విశేష ఘట్టం చోటుచేసుకుంది. ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్ దర్బార్ హాలులో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అజారుద్దీన్ నుంచి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి నాంది

2 లో..

## అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం చేయాలి



- రైతులకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ పూర్తి చేయండి
- సీఎం చంద్రబాబు ఆదేశాలు

మన గళం, అమరావతి : రాజధాని అమరావతి అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈరోజు క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన రాజధాని నిర్మాణ పురోగతి, సుందరీకరణ, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ తదితర అంశాలను విపులంగా పరిశీలించారు. ఈ సమావేశంలో మునిసిపల్ మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు

2 లో..

### పారిశుద్ధ్య కార్మికుల

## సేవలు వెలకట్టలేనివి



- మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 15వ వార్డు పరిధిలోని దామోదరం సంజీవయ్య మున్సిపల్ పార్కులో 15వ వార్డు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పామన్న ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని

2 లో..

## నారా రోహిత్ వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



మన గళం, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ తన సోదరుడు, నటుడు నారా రోహిత్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. నగరంలోని అజీజ్‌నగర్‌లో ఉన్న ది వెన్యూ కన్వెన్షన్‌లో ఈ వేడుక ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన మంత్రి లోకేష్, నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో స్పందించిన లోకేష్ "కుటుంబంతో కలిసి సోదరుడు నారా రోహిత్ వివాహ వేడుకకు హాజరయ్యాను. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న రోహిత్, శిరీషలకు హృదయపూర్వక శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు. ఈ వేడుకకు నారా కుటుంబ సభ్యులు, సినీ-రాజకీయ ప్రముఖులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## బాధితులందరికీ న్యాయం చేయాలి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం



మన గళం, కాకినాడ : మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించి, ప్రభుత్వం ప్రకటించిన సాయం ఎవరూ మినహాయించబడకుండా అందేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల పరిస్థితులపై నిరంతరం నివేదికలు పంపాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ సీఎం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. కలెక్టర్ షాన్ మోహన్ వివరాల ప్రకారం, కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు,

2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# అభివృద్ధి దిశగా భారత్

కలలుగన్న ఐక్య భారత్‌ను బలంగా, శక్తివంతంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి పౌరుడి కర్తవ్యమూ అదే” అని స్పష్టం చేశారు. అభివృద్ధి అనే మాట కేవలం సాంకేతికతతో పరిమితం కాకుండా, సామాజిక సమానత్వం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబనల కలయిక అని ఆయన పేర్కొన్నారు. “సమాజంలోని ప్రతి వర్గం ఎదగాలి. గ్రామం నుంచి నగరానికి, రైతు నుంచి పరిశ్రమలకు అందరూ ముందుకు రావాలి” అని మోడీ అన్నారు. యువతను ఉద్దేశించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. “భారత్ యువతే మన దేశానికి బలమూ, భవిష్యత్తూ. ఆత్మనిర్భర్ భారత్ ఆత్మ ఈ యువతలోనే ఉంది. పరిశోధన, ఆవిష్కరణ, సృజనాత్మకత ఇవే భవిష్యత్తు దారులు. మన యువత తమ కలలను దేశాభివృద్ధితో అనుసంధానం చేయాలి” అని సూచించారు. టెక్నాలజీ వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాలను బలపరచడం, పర్యావరణ అనుకూల పరిశ్రమలు నెలకొల్పడం, స్థానిక ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో స్థానం కల్పించడం వంటి అంశాలపై కూడా ఆయన దృష్టి సారించారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్ట పెరిగిందని ప్రధాని తెలిపారు. “ఈరోజు ప్రపంచం భారత్‌ను గౌరవంగా చూస్తోంది. శాంతి, ప్రగతి, అభివృద్ధి కోసం భారత్ మార్గదర్శకంగా నిలుస్తోంది. మన సంస్కృతి, మన విలువలు, మన ప్రజల ఆత్మవిశ్వాసమే ఈ స్థాయికి తీసుకువచ్చాయి” అని మోడీ పేర్కొన్నారు. ఆయన చివరగా ప్రజలందరికీ పిలుపునిస్తూ, “దేశం కోసం మనం చేసే ప్రతి చిన్న కృషి ఒక్క దీపం వెలిగించినా, ఒక వృక్షం నాటినా దేశాభివృద్ధిలో భాగమే. మనం కలిస్తే, భారతం నిలుస్తుంది, ఎదుగుతుంది” అని సందేశం ఇచ్చారు.

# తెలంగాణలో కొత్త మంత్రి అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం

పలికినట్టయింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై, అజారుద్దీన్‌ను సాదరంగా అభినందించారు. రాజకీయాల్లో క్రమంగా ఎదుగుతూ మంత్రిపదవికి చేరిన అజారుద్దీన్ ప్రస్థానం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, నూతన మంత్రిని అభినందిస్తూ భవిష్యత్తులో ప్రజా సేవలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. దర్బార్ హాల్ ఆవరణలో జోష్‌తో నిండిన వాతావరణం నెలకొంది. అజారుద్దీన్ మంత్రివర్గంలో చేరడంతో క్రీడా రంగం నుండి రాజకీయ రంగానికి మరో ప్రతిభావంతుడు అడుగుపెట్టినట్టయింది. క్రీడాకారుల ప్రోత్సాహం, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఆయన మరింత దృష్టి పెట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాష్ట్ర రాజకీయ సమీకరణాల్లో అజారుద్దీన్ ప్రవేశం కొత్త ఊపును తెచ్చే అవకాశముంది. హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ వంటి పట్టణ ప్రాంతాల్లో ఆయనకు ఉన్న ప్రజాదరణను పార్టీ బలంగా ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరగడానికి కృషి చేస్తానని అన్నారు.

# తుఫాను ప్రాంతాల పర్యటన.. రైతులకు భరోసా

## – మంత్రి అనిత వంగలపూడి



మన గళం, అనకాపల్లి : అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనిత వంగలపూడి సందర్శించారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ లతో కలిసి మంత్రి అనిత ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా కొప్పుకొండపాలెం, వైలోవ, రజాల గ్రామాల్లో తుఫాను ప్రభావాన్ని పరిశీలించారు. రజాల సమీపంలోని గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడిన ఆమె, పంట నష్టాలపై అధికారులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల వెంటే ఉంది. ప్రతి నష్టపోయిన కుటుంబానికి అవసరమైన సాయం అందేలా చర్యలు తీసుకుంటాం” అని మంత్రి అనిత హామీ ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను ఆమె సమీక్షించారు. సిబ్బందిని కలుసుకొని, గండి పడిన ప్రాంతంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం తరఫున తక్షణ సాయం, మౌలిక వసతుల పునరుద్ధరణపై దృష్టి పెట్టినట్లు ఆమె తెలిపారు. ఈ పర్యటనతో స్థానిక ప్రజల్లో నూతన నమ్మకం నెలకొంది.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పామన్న పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ దసరా పర్వదినం సందర్భంగా తాను విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. అలాంటి వారి సేవలను గుర్తించి వారికి ఇలాంటి ప్రోత్సాహకాలను అందజేయడం అభినందనీయమని తెలియజేశారు. నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కర్నూల్ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు అవసరమైన కృషి చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పార్టీ కార్పొరేటర్లతో పాటు నాయకులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించి నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కార్పొరేటర్ శివమ్మ,




వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పామన్న, పార్టీ నాయకులు అబ్బాస్, జేమ్స్, రవికుమార్, బూత్ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులందరికీ న్యాయం చేయాలి

ఏడు మున్సిపాలిటీలు మొంథా తుపానుతో ప్రభావితం అయ్యాయి. మొత్తం 61 ఇళ్లు దెబ్బతిన్నాయి. 41,932 కుటుంబాలు ప్రభావితమయ్యాయి. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. 21,711 హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయారని చెప్పారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని వివరించారు. ఒక్క పిఠాపురంలోనే 2,500 మంది రైతులు పంట నష్టాన్ని ఎదుర్కొన్నారని చెప్పారు. అంతటా ఉపశమన చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, “పంట చేతికి వచ్చే సమయానికే తుపాను తాకింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి రాలేదు. ప్రతి నష్టపోయిన రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం తప్పనిసరిగా అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి” అని అన్నారు. పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలబడి, పక్కా నివేదికలు తయారు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఆస్తి నష్టాలను కూడా వివరంగా నమోదు చేసి, దెబ్బతిన్న ఇళ్లకు వెంటనే పరిహారం చెల్లించాలని సూచించారు. తుపాను అనంతరం గ్రామాల్లో నిల్వ నీరు తొలగించే పనులు వేగంగా పూర్తి చేయాలని,



పల్లపు ప్రాంతాల్లో మళ్లీ వర్షాల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాల పురోగతిపై గ్రామాల వారీగా నివేదికలు సమర్పించాలని, రోడ్లు దెబ్బతిన్న చోట తక్షణ మరమ్మతులు చేపట్టాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# భగవద్గీత అవమానంపై రాజాసింగ్ ఆగ్రహం

ఎవరికీ లేదు. అలాంటి వ్యక్తిని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య” అని మండిపడ్డారు. రాజాసింగ్ మాట్లాడుతూ, “చంద్రబాబు నిజంగా హిందూ ధర్మాన్ని గౌరవిస్తే వెంటనే ఎంఎస్ రాజును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి. అలా చేస్తే భవిష్యత్తులో మరెవరూ ధర్మ గ్రంథాలపై నోరు విప్పే పరిస్థితి ఉండదు” అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఇలాంటి వ్యక్తులు మరెంతమంది ఉన్నారో తెలుసుకోవడానికి సర్వే చేయాలని కూడా ఆయన సూచించారు. ఇటీవల ఎంఎస్ రాజు ఒక కార్యక్రమంలో “భగవద్గీత ప్రజల జీవితాలను మార్చలేకపోయింది” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు, భక్త సమాజం, రాజకీయ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో టీటీడీ బోర్డు సభ్యత్వంపై కూడా వివాదం చెలరేగింది. హిందూ సంస్థలు ఎంఎస్ రాజును బోర్డు నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలపై రాజ్యవ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది.

# అమరావతి రాజధాని నిర్మాణం వేగవంతం చేయాలి

ప్రస్తుత నిర్మాణ పనుల పురోగతి, రోడ్ల నిర్మాణం, నీటి సరఫరా వ్యవస్థలు, భవనాల డిజైన్‌లు వంటి అంశాలపై వివరాలు సమర్పించారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా నిర్దేశించిన సమయానికి పూర్తి కావాలని ఆదేశించారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు. రైతుల సహకారం అమరావతి అభివృద్ధికి కీలకమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని సీఎం అన్నారు.

సుందరీకరణ పనులు, రోడ్ల విస్తరణ, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తే, అమరావతి రూపుదిద్దుకున్న రాజధానిగా దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

మన గళం, అమరావతి : మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం దక్కేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. “వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్, మెట్రోలాజికల్ విభాగాల అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలి. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలను ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలి” అని మంత్రి సూచించారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని ఆయన సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేసి త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని, సాయం అందించే చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. “రైతు భవిష్యత్తే మన ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి



అధికారి నిబద్ధతతో పనిచేయాలి” అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# యూనిటీ రన్ ను జెండా ఊపి ప్రారంభించిన ఏఎస్పీ

మనగళం, కర్నూలు క్రైం : సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల చివరి రోజు సంధర్బంగా కర్నూలు పోలీసులు యూనిటీ రన్ ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ సంధర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు సివిల్ , ఎఆర్, ఎపిఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, ఎన్ సి సి విద్యార్ధులు చేపట్టిన ఏక్తారన్ ను ఏఎస్పీ హుస్సేన్ పీరా ప్రారంభించారు. ఈ ఐక్యతా పరుగు జిల్లా పోలీసు కార్యాలయం ( కొండారెడ్డి బురుజు ) నుండి రాజ్ విహర్ కూడలి వరకు సాగింది. ఈ యూనిటీ రన్ లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన క్రీడాకారులకు ఏఎస్పీ బహుమతులను అందజేశారు. ఈ సంధర్బంగా ఏఎస్పీ మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న జాతీయ ఐక్యతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకుంటారన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడమే ఈ వేడుక ప్రధాన లక్ష్యమన్నారు. దేశ సమైక్యతను, ఐక్యమత్యాన్ని కాపాడాతామని ఈ సందేశాన్ని అందరికి తెలియజేసే విధంగా అందరూ పెద్ద సంఖ్యలో యూనిటీ రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, కర్నూలు పట్టణ సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, సివిల్ , ఎఆర్, ఏపీఎస్పీ, హెూంగార్డులు, క్రీడాకారులు, ఎన్ సీసీ విద్యార్ధులు పాల్గొన్నారు.




# క్రిష్ణగిరి పోలీసుల ఆధ్వర్యంలో “ఏక్తా దివస్” వేడుకలు - పటేల్ ఆలోచనలకు నివాళి






మనగళం, క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ జి.కృష్ణమూర్తి గారు తమ సిబ్బందితో కలిసి భారత లౌహ పురుషుడు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతిను పురస్కరించుకుని “ఏక్తా దివస్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాలపాడు గ్రామంలోని ఎస్సీ హాస్టల్ మరియు బీసీ హాస్టల్ విద్యార్థులతో మమేకమై ఏక్తా దివస్ ప్రార్థన నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమాన్ని చేపట్టి, కంబాలపాడు గ్రామంలోని మెయిన్ బజార్ ప్రాంతంలో ప్రజలకు మరియు విద్యార్థులకు ఏకత, సమగ్రత, జాతీయ భద్రతపై అవగాహన కల్పించారు. తదుపరి పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి, చివరగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి ఆయనను స్మరించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరమ్మ



- మాజీ ఎమ్మెల్సీ యం సుధాకర్ బాబు

మనగళం, కర్నూలు సిటీ : దివంగత ప్రధాని ఇందిరా గాంధీ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని మాజీ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు కొనియాడారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటములకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ బాబు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఎన్నో సాహసోపేత చట్టాలను అమలు పరిచి దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడార్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వంలో దేశంలో హత్యలు, అత్యాచారాల పెరిగాయని ఆరోపించారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని, నేడు ప్రధాని మోడీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపుతున్నాడని విమర్శించారు. అలాగే భారత మొదటి ఉపప్రధాని, మొదటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సీబజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డీవీ సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ సూర్యప్రకాష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి, ఐఎన్ టీయూసీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి హైమావతి, నాయకులు షేక్ మాలిక్ బాషా, జాన్ సదానందం, సుంకన్న, కేశవ రెడ్డి, హుస్సేన్, రంగస్వామి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు




- ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు మంజూరు చేయాలి
- వైద్య సేవలను కొనసాగించాలి - సీపీఐ నేతల డిమాండ్

మనగళం, కర్నూలు సిటీ : ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు విడుదల చేయకుండా కూటమి సర్కార్ పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుందని సీపీఐ నేతలు జగన్నాథం, రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్,ప్రైవేటు హాస్పిటల్స్ కు సంబంధించి పెండింగ్ నిధులు రూ. 2700 కోట్లు ఇవ్వనందున ఆరోగ్యశ్రీ వైద్య సేవలను ఆపేశారని, దీంతో పేదలకు వైద్య సేవలు నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోయి 20 రోజులు దాటుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా స్పందించడం లేదని, పేదలకు అందిస్తున్న వైద్యం పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే సమస్యను పరిష్కారం చేసి పేదలకు ఆరోగ్య వైద్య సేవలు అందేటట్లు చూడాలని డిమాండ్ చేశారు. గుండె, కిడ్నీ సమస్యతో పేదలు తీసుకుంటున్న వైద్య సేవలు నిలిచిపోయాయని, అయినా ప్రభుత్వానికి చిమకుట్టినట్లు లేదని ధ్వజమెత్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో జీఎస్టీ సంబరాలు జరగలేదని, ఈ కార్యక్రమానికి రూ. కోట్లు నీళ్లలా ఖర్చు చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పేదల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే సమస్యను పరిష్కారం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేటట్లు చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బిసన్న, అన్వర్, సోమన్న, అఖిల భారతీయ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, అశోక్, ప్రసాదు, రాముడు, కరీముని, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- వార్డులను శుభ్రంగా ఉంచాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి







మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూరో సర్జరీ, రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్, మానసిక రోగుల వార్డు, డెర్మటాలజిస్ట్ వార్డు, ఫిమేల్ ఆర్థో, మేల్ ఆర్థో తదితర వార్డ్ లను కలెక్టర్ పరిశీలించి రోగుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా క్యాజువాలిటీ వార్డు ను పరిశీలించారు. అక్కడే ట్రీట్మెంట్ తీసుకుంటున్న తిమ్మప్ప అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడ నుండి వచ్చారు, ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారని ఆరా తీశారు. వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అతనికి ఐ సి యు లో బెడ్ సిద్ధం చేయాలని కలెక్టర్ జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. అదేవిధంగా ఇతర రోగులతో మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు? సరైన సమయానికి మందులు ఇస్తున్నారా? భోజనం ఏ విధంగా ఉంది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. 39 ఏళ్ల వయస్సు ఉన్న రహీమ్ అనే పేషెంట్ కేస్ షీట్ ను కలెక్టర్ పరిశీలిస్తూ, ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు అని ఆరా తీశారు. రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ యూనిట్ ను పరిశీలించిన కలెక్టర్ ఇటీవల బస్సు ప్రమాదానికి గురై ట్రీట్మెంట్ తీసుకుంటున్న గుణ సాయి అనే వ్యక్తితో మాట్లాడారు. ఆరోగ్యం ఎలా ఉంది? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు అని ఆరా తీశారు. వైద్యులతో కూడా మాట్లాడారు. గుణ సాయి ఆరోగ్యం మెరుగయిందని వైద్యులు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ను పరిశీలిస్తూ, గుండె సంబంధిత వైద్యం తీసుకుంటున్న దేవదానం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ఫిమేల్ ఆర్థో, మేల్ ఆర్థో వార్డులను పరిశీలించారు. న్యూరో సర్జరీ వార్డు లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న 14 ఏళ్ల ప్రకాష్ తో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడారు. ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో లెప్రసీ (కుష్టు వ్యాధి) నిర్మూలన దిశగా ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, హైజీన్ పాటించాలని, నీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.న్యూరో సర్జరీ, యూరాలజీ ఆపరేషన్ థియేటర్ లను డిసెంబర్ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎంఎస్ఐడీసీ ఇంజనీర్ లను ఆదేశించారు. కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఇంచార్జి డీఎం హెచ్ ఓ డా.భాస్కర్, ఇంచార్జి సీ హెచ్ ఆర్ ఎం ఓ డా.వెంకటరమణ, జి హెచ్ ఏఓ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి






- డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదకరం - జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి

మనగళం, కర్నూలు సిటీ : ప్రతిఒక్రరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రమాధాల నివారణకు సహకరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, మాదక ద్రవ్యల నిర్మూలనపై ప్రజలకు అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. బైక్ ర్యాలీ కర్నూలు జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కోరారు. తాగి వాహనం నడపడం ప్రమాదరకరమని, చట్టరీత్యా నేరమన్నారు. యాక్సిడెంట్ కు గురైతే తాను మరణించడమే కాక మిగతా వారి జీవితాలను కూడా నాశనం చేసినట్లు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం లో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాదక ద్రవ్యలను తీసుకోవడం వలన జీవితాలు నాశనమవుతాయన్నారు. ఈ ర్యాలీ లో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, మొదటి అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి, ఏడవ అదనపు జిల్లా జడ్జి వి. లక్ష్మీరాజ్యం, సీబీఐ కోర్టు జడ్జి ఎం.శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జీలు సరోజినమ్మ, అనూష, కర్నూలు రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భరత్ చవాన్, కర్నూలు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి, కర్నూల్ టౌన్ డీఎస్పీ బాబు ప్రసాద్, కర్నూల్ టౌన్ ట్రాఫిక్ సీఐ మన్సు రుద్దీన్, దిశా సీఐ రామానాయుడు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**




మనగళం, కర్నూలు క్రైం : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ పోలీసులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరాంతానికి సంబంధించి కేవలం రెండు నెలలే మిగిలి ఉందని, క్రైమ్ రేట్ బాగా తగ్గించాలన్నారు. ప్రాపర్టీ రికవరీలు పెంచాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. కేసులు నమోదు చేయాలన్నారు. మద్యం తాగిన వాహనాలు నడిపిన వారికి జైలు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడూ ఎఫెక్టివ్ గా పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నందున మండలాలలో, గ్రామాల్లో ఏ చిన్న పాటి గొడవలు జరగకుండా కౌన్సిలింగ్ చేయాలన్నారు. అవసరం అయితే పీడీ యాక్టులు నమోదు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను సీసీటీఎన్ లో అప్ డేట్ చేయాలన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కర్నూలులో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేయడం పై పోలీసు అధికారులను , సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. అనంతరం ప్రధానమంత్రి పర్యటనలో, వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈగల్ టీం కు సంబంధించిన సోషల్ మీడియా (ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్) ను కర్నూల్ జిల్లా పోలీసులు ఫాలో కావడానికి ఈగల్ టీం క్యూ ఆర్ కోడ్ ను అనుసరించాలని ఆ పోస్టర్ ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరణ చేశారు. అనంతరం వ్యాస్ ఆడిటోరియం కి ఎదురుగా జిల్లా ఎస్పీ మొక్కను నాటారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి, సీఐలు , ఎస్ఐలు,ఈగల్ టీమ్ ఎస్సై సుజన్ కుమార్ పాల్గొన్నారు.

# కొత్త పోలింగ్ కేంద్రాలపై సూచనలు ఇవ్వండి

**– జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**






మనగళం, కర్నూలు సిటీ : కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ కేంద్రాలలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇదివరకే వచ్చాయన్నారు. 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 240 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 2,203 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. క్రొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటుకి సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియచేయాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ , బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, బీజేపీ తరపున పి.టి.సాయి ప్రదీప్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, టీడీపీ తరపున ఎల్.వి. ప్రసాద్, మదన్ మోహన్, నాగేశ్వర రెడ్డి, రామకృష్ణ, వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పుల్లారెడ్డి, జనసేన పార్టీ తరపున తల్లా మంజునాథ్ ( డైరెక్టర్ , వాల్మీకి కార్పొరేషన్) , ఎన్నికల విభాగం సూపరిడెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆమోదంతోనే రహదారి విస్తరణ పనులు

**– నగరపాలక సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టే రహదారి విస్తరణ పనులను ప్రజలందరి ఆమోదయోగ్యంతోనే కొనసాగిస్తామని నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణలో భాగంగా, ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ బృందం పునఃపరిశీలించినట్లు సిపి తెలిపారు. గత గురువారం మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రహదారి విస్తరణకు సంబంధించి కొంతమంది బాధితులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలో తీసుకొని కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశాల మేరకు, శుక్రవారం ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను మరోసారి పునఃపరిశీలించామని, ప్రజల అభ్యంతరాలు, అభిప్రాయాలు, సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్, ప్లానింగ్ కార్యదర్శులు హుసేనయ్య, వేమనరావు, అక్రం, రవితేజ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్లు మండలాలకు వెళ్లాలి

మనగళం, కర్నూలు సిటీ : నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం తప్పనిసరిగా మండలాలకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పదవ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శుక్ర వారం పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎనర్జీ, నెడ్ క్యాప్, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, మైన్స్ అండ్ జియాలజీ, సంక్షేమ శాఖలు, మున్సిపాలిటీలు,పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు కేటాయించిన మండలాలకు ప్రతి వారం తప్పనిసరిగా వెళ్లి, ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను తనిఖీ చేయాలన్నారు. ఆస్పత్రుల్లో ప్రజలకు వైద్యసేవలు అందుతున్న తీరు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, హాస్టళ్లలో పిల్లలకు కల్పిస్తున్న వసతుల పరిస్థితి, అంగన్వాడీ ల్లో పౌష్టికాహారం, సచివాలయాల్లో సేవలు అందిస్తున్న తీరు, వ్యవసాయ,ఉద్యాన శాఖలకు సంబంధించి పంటల పరిస్థితి,మైక్రో ఇరిగేషన్ అమలు, రైతులకు అనుబంధ ఆదాయంగా గొర్రెలు, మేకల యూనిట్లు మంజూరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత వర్గాల వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంచే విధంగా కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా మండలాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు 15 రోజులకు ఒకసారి ఏ ఎన్ ఎం లతో పాటు డాక్టర్ ను కూడా పంపాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. హాస్టల్ లలో తాగునీరు, నాణ్యమైన భోజనం, విద్యా బోధన, టాయిలెట్ ల నిర్మాణం ముఖ్యమైన అంశాలని, వీటిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రూరల్ లో ఉన్న హాస్టల్ లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ ల నిర్మాణానికి ఆర్ డబ్ల్యూఎస్, అర్బన్ లో ఉన్న హాస్టళ్లకు మున్సిపల్ కమిషనర్ లకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హాస్టళ్లలో మూడు నెలలకు ఒకసారి ముళ్ళ పొదలు, పిచ్చి చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డీపీవో,మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం బాగుందని, అదే విధంగా బిసి హాస్టళ్లలో కూడా పదవతరగతి లో ఉత్తీర్ణతా శాతం పెరగాలని శాతాన్ని పెంచాలని కలెక్టర్ బిసి వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు,మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి బస్సు నడపండి సారు

**– చదువు కోవాల్సిన విద్యార్థులు పొలం పనులకు**
**– ఆదోనిలో ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం ముందు విద్యార్థులు నిరసన**
**– ఆదోనిలో విద్యార్థులు ఆర్టీసీ డిపో మేనేజర్ కు విన్నపం**



మనగళం, కర్నూలు జిల్లా ఆదోని మండల పరిధిలోని జీవసలి గ్రామంలో దాదాపు 70 మంది పైచిలు విద్యార్థులు మంత్రాలయం నియోజవర్గ పరిధిలోని బాధినేహాల్ గ్రామ హై స్కూల్ నందు చదువుతున్నారు. అయితే ఆదోని మీదుగా బాధినేహాల్ గ్రామానికి వెళ్ళవలసిన విద్యార్థి బస్సు సమయానికి వెళ్లకపోవడంతో పలువురు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిగంటలకు రావాల్సిన బస్సు 10.30 గంటలకు వస్తోంది అని బస్సు అలాస్యం కారణంగా పలువురు విద్యార్థులు చదువు మానేసి పొలం పనులకు వెళ్తున్నారని ఆవేదన వెక్తం చేసారు విద్యార్థులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు సమయానికి బస్సు వచ్చేవిదంగా చుడాలని కోరుకున్నారు విద్యార్థులు

# కర్నూలు మెడికల్ కాలేజీ కీర్తి ప్రతిష్టలు కొనసాగించండి

**– రిటైర్డ్ అడిషనల్ డీఎంఈ డాక్టర్ సుధాకర్ – ఘనంగా ఫ్రెస్సర్స్ డే**

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మెడికల్ కాలేజీకి ఎంతో కీర్తి ప్రతిష్టలు ఉన్నాయని, వాటిని మెడికల్ విద్యార్థులు కొనసాగించాలని రిటైర్డ్ అడిషనల్ డీఎంఈ అండ్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా సుధాకర్ పిలుపునిచ్చారు. నూతనంగా వైద్య విద్యలో ప్రవేశించిన మొదటి సంవత్సరం 2025 బ్యాచ్ వైద్య విద్యార్థులకు 2023 బ్యాచ్ ఎంబీబీఎస్ సీనియర్ విద్యార్థులు "విహాన్ 2025" పేరుతో "ఫ్రెషర్స్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్య విద్య గొప్ప వరమని, పేద రోగులు బోధకులుగా మారి వైద్య విద్యను అందిస్తారన్నారు. పేదల ఎడల ఓపికతో వివహరించి సమస్యలను తెలుసుకోవాలని, అప్పుడే కచ్చితమైన వైద్యాన్ని అందించగలమని తెలిపారు. మనిషి శరీర నిర్మాణం ఎంతో అద్భుతమైనదని, శరీరాన్ని అధ్యయనం, చేయడం, చదవడం ఒక వైద్య విద్యలోనే అవకాశం ఉందని అన్నారు. వైద్య విద్యార్థులకు క్లినికల్స్ వెన్నెముక లాంటివని, వాటికి ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు. విద్యార్థులు టెక్స్ట్ బుక్స్ ని విధిగా చదివి అధ్యయనం చేయాలని, అప్పుడే రాణించగలరన్నారు. మానసికంగా దృఢంగా ఉండాలని, చిన్నచిన్న సమస్యలకు ఒత్తిడికి గురికారాదని సూచించారు. విద్యార్థులకు టీచర్స్ మధ్య అనుబంధం సొంత కుటుంబంలో లాగా ఉండాలని, సీనియర్స్ సలహాలు, సూచనలు తీసుకోవాలని తెలిపారు. కేఎంసీ విద్యార్థులు వైద్య రంగంలో ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారని, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ నూరి దత్తాత్రేయ ఉదాహరించారు. ఏడీఎంఈ అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ కర్నూల్ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించడం ప్రతిభ గల విద్యార్థులకే సాధ్యమని, అందుకే తమ విద్యాభ్యాసంలో క్రమశిక్షణతో మెలిగి కాలేజీ పేరు నిలబెట్టాలని కోరారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఎటువంటి సమస్యలు వచ్చిన తనను సంప్రదించాలని పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. క్రమం తప్పకుండా హాజరు కావడం, ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేయడం చేయాలని సూచించారు. సీనియర్, జూనియర్ విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంబీబీఎస్ విద్యార్థులు ఐకమత్యంగా కేరింతలు కొట్టారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ సూపరిన్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, స్టేట్ కాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిన్డెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి



చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకాదేవి, డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు సీనియర్ జూనియర్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా ఉక్కుమనిషి జయంతి



మనగళం, కర్నూలు సిటీ : మండల కేంద్రం కోడుమూరు బాలజీనగర్ లోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఉక్కు మనిషి భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉక్కుమనిషి చిత్ర పటానికి బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేల్పుల గోపాల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను గుర్తు చేశారు. భారతదేశ సమైక్యంగా ఉండేందుకు ఆయన ఎంతో శ్రమించారన్నారు. భారతదేశ తొలి హెూమ్ శాఖ మంత్రి గా మెరుగైన సేవలందిచిన ఘనత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. భారతదేశంలో ఉన్న 560 సంస్థానాలను కలిపి భారతదేశం అంతా ఒకటిగా చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. నిజాంలు స్వయం ప్రతి పత్తి కోరితే భారతదేశమంత సమైక్యంగా ఉండాలని, దేశంలో మీరంతా భాగస్వామ్యం కావాలని సూచించార గుర్తు చేశారు. కార్యక్రమంలో కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్త ఈరన్న, ఆదినారాయణ, రాఘవ ఆచారి, సోమల నాయుడు, వెంకటేశ్వర్లు, వైకుంఠ సూర్య, మద్దిలేటి, నాగరాజు, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

స్మార్ట్ సిటీల కల ౹ మౌలిక సదుపాయాలు నిజంగా స్మార్ట్‌గా ఉన్నాయా?

దేశ అభివృద్ధి దిశగా పట్టణాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ భావనతోనే ప్రభుత్వం సంవత్సరాల క్రితం “స్మార్ట్ సిటీ మిషన్”ను ప్రారంభించింది. లక్ష్యం ౹ ఆధునిక సదుపాయాలు, సాంకేతిక ఆధారిత సేవలు, శుభ్రమైన పరిసరాలు, సమర్థవంతమైన పాలన. ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పుడు ప్రజల్లో ఆశలు ఆకాశాన్ని తాకాయి. నగరాల రూపురేఖలు మారుతాయని, జీవన ప్రమాణాలు మెరుగవుతాయని నమ్మకం నెలకొంది. కానీ కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత చూస్తే వాస్తవం ఆ కలలకు సరితూగిందా అనే ప్రశ్న తలెత్తుతోంది స్మార్ట్ సిటీ ప్రాజెక్టు లక్ష్యమే సాంకేతిక ఆధారిత పట్టణ అభివృద్ధి. సీసీటీవీ మానిటరింగ్, స్మార్ట్ ట్రాఫిక్ కంట్రోల్, ఈ–గవర్నెన్స్, క్లీన్ ఎనర్జీ, రోడ్డు భద్రత, వ్యర్థ నిర్వహణ వంటి అంశాలను ఆధునిక పద్ధతుల్లో నిర్వహించాలనే ఉద్దేశం. కానీ దేశంలోని చాలా నగరాల్లో ఈ ప్రణాళికలు కాగితాలకే పరిమితమైపోయాయి. రోడ్లు బాగు చేయడం, చెత్త నిర్వహణలో మార్పు తీసుకురావడం వంటి మౌలిక అంశాల్లో కూడా పలు నగరాలు వెనుకబడ్డాయి. ఈ పరిస్థితుల్లో “స్మార్ట్” అన్న పదం కేవలం పేరు కోసమే మిగిలిపోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ౹ స్వచ్ఛమైన నీరు, కచ్చితమైన చెత్త నిర్వహణ, స్థిరమైన విద్యుత్ సరఫరా, సురక్షిత రహదారులు. ఇవన్నీ స్మార్ట్ సిటీ ప్రణాళికలో భాగం అయినప్పటికీ, ప్రాక్టికల్ స్థాయిలో అందించడంలో లోపాలు ఎక్కువగా ఉన్నాయి. పలు నగరాల్లో వర్షం పడితేనే రోడ్లు కొట్టుకుపోతున్నాయి. మురుగు నీరు రోడ్లపైకి చేరి రవాణా అంతరాయం కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో టెక్నాలజీతో ముడిపెట్టిన డిజిటల్ డాష్‌బోర్డులు ప్రజల సమస్యలకు ఎంతవరకు పరిష్కారం అందిస్తాయనే సందేహం తలెత్తుతోంది. పర్యావరణ పరిరక్షణ కూడా స్మార్ట్ సిటీ మిషన్‌లో ప్రధాన అంశం. గ్రీన్ జోన్లు, వృక్షావళి పెంపు, కాలుష్య నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కానీ వాస్తవంలో ఈ అంశాలు ప్రాధాన్యం కోల్పోతున్నాయి. పట్టణ విస్తరణ పేరుతో చెట్లు నరుకుతున్నారు, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. స్మార్ట్ సిటీ అంటే కాంక్రీట్ జంగిల్ కాదు ౹ ప్రకృతితో సమతౌల్యంగా ఉండే సాంకేతిక నగరం. ఈ ప్రాథమిక భావనను నిర్వాహకులు మరిచిపోతున్నట్లుంది.

ప్రజా సౌకర్యాల విషయానికొస్తే పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. నగరాల పెరుగుదలతోపాటు ట్రాఫిక్, కాలుష్యం, నీటి కొరత వంటి సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. స్మార్ట్ సిటీలలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాలు సరైన రీతిలో ఉండాలి కానీ అనేక నగరాల్లో ఇప్పటికీ పాత బస్సులు, గందరగోళ రోడ్లు, అసమర్థ రవాణా వ్యవస్థ కొనసాగుతోంది. ఇది సాధారణ ప్రజల రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. స్మార్ట్ సిటీ అనే పేరు ఉన్నా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మాత్రం యథాతథంగా ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలో కూడా సమగ్రత లోపిస్తోంది. నగర పాలక సంస్థలు “స్మార్ట్ యాప్”లు, “ఆన్‌లైన్ సేవలు” అందిస్తున్నా, వాటి అమలు చాలా చోట్ల సరైన పర్యవేక్షణ లేకుండా సాగుతోంది. బడ్జెట్ కేటాయింపులు ఉన్నప్పటికీ పనులు సగం దాకా మాత్రమే పూర్తవుతున్నాయి. మిగిలినవి లంబించిపోతున్నాయి. ప్రాజెక్టు లక్ష్యాలు స్పష్టంగా ఉన్నా, వాటిని సాధించే బాధ్యత కలిగిన అధికారుల సమన్వయం తక్కువగా ఉంది. పట్టణాభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడం కాదుబీ జీవన ప్రమాణాలు మెరుగుపరచడం ప్రధాన లక్ష్యం. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు విజయవంతం కాదు. స్మార్ట్ సిటీల విజయానికి స్థానిక ప్రజల సూచనలు, సంఘాల భాగస్వామ్యం, పారదర్శక పరిపాలన అవసరం. కానీ ఇప్పటి వరకు ప్రజల పాత్ర పక్కకు నెట్టబడింది. ఈ విధానం మారకపోతే స్మార్ట్ సిటీల కల సాకారం కష్టమే. అంతేకాదు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు ఎక్కువగా పెద్ద నగరాలకే పరిమితమవుతున్నాయి. రెండో, మూడో స్థాయి నగరాలు ఇంకా పట్టణ ప్రణాళిక లోపాలతోనే బాధపడుతున్నాయి. ఈ నగరాల అభివృద్ధి కూడా సమానంగా జరగకపోతే పట్టణ అసమానతలు మరింత పెరుగుతాయి. స్మార్ట్ సిటీ అంటే దేశంలోని ప్రతి నగరానికి సమానమైన శ్రద్ధ, పెట్టుబడులు ఉండాలి. అలా జరగకపోతే ఇది “స్మార్ట్ ఎలైట్ సిటీ” ప్రాజెక్టుగా మారిపోతుంది. ప్రపంచంలోని సింగపూర్, దుబాయ్, టోక్యో వంటి నగరాలు స్మార్ట్ సిటీ మోడల్‌గా నిలిచాయి. వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల విధానాలు, ప్రజల భాగస్వామ్యం మనకు స్ఫూర్తిదాయకం. భారతదేశం కూడా అదే దిశగా ప్రయాణించాలి. కానీ మనం ఆ మార్గంలో ఉన్నామా అన్నది ఇప్పటి పరిస్థితులను చూస్తే సందేహాస్పదమే. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, ప్రజా భాగస్వామ్యం లేకుండా స్మార్ట్ సిటీ అనే కల సాకారం కావడం కష్టమే. మొత్తానికి, స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతిక నగరం కాదు ౹ జీవన ప్రమాణాలు మెరుగుపడే, పర్యావరణానికి మేలు చేసే, ప్రజల కోసం పనిచేసే సమగ్ర పట్టణ వ్యవస్థ. మన నగరాలు నిజంగా స్మార్ట్ కావాలంటే అవి మొదట మానవీయంగా మారాలి. పేపర్‌పై కాకుండా నేలమీద మార్పు కనిపించినప్పుడే ప్రజలు ఈ ప్రాజెక్టును నిజమైన విజయంగా భావిస్తారు. స్మార్ట్ సిటీ కల నిజమవ్వాలంటే నిష్పాక్షికత, నిబద్ధత, పారదర్శకత అవసరం ౹ అదే భారత పట్టణాల భవిష్యత్తు మార్గం.

## పి పి పి విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు





మనగళం, వైద్య కళాశాల సీపీపీ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు వైఎస్ఆర్సిపి నాయకులు. శుక్రవారం ఆదోనిలో కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ...వైద్య విద్య అందరికీ అందుబాటులో ఉండాలి, ధనవంతులకే పరిమితం కాకూడదు. వైఎస్సార్ గారి ఆలోచన ప్రకారం ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత. అందుకే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థులు, పార్టీ నాయకులు కలిసి భారీ స్థాయిలో సంతకాల సేకరణ చేపట్టి, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ చర్యలు





మనగళం, కర్నూలు క్రైం : ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అధునాతన ట్రాఫిక్ నియంత్రణ బారికేడ్ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద క ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు వినూత్నమైన కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రజలకు , విద్యార్దులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్దులు ట్రాఫిక్ ఉల్లంఘనలు చేయకుండా అవగాహన కల్పించేందుకు ఒక ట్రాఫిక్ నమూనాను ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నమూనాను కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఆవిష్కరించామన్నారు. ఈ ట్రాఫిక్ నమూనాను విద్యా సంస్థల వద్దకు తీసుకు వెళ్ళి లైవ్ డెమో ఇచ్చి రహదారి నిబంధనల పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. రాంగ్ పార్కింగ్ , సిగ్నల్ జంపింగ్ వంటివి చేయకుండా ఎలా ఉండాలి అనే విషయం పై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తామన్నారు. సామాజిక భాద్యత కలిగిన (జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ , కిమ్స్ హాస్పిటల్, బాలాజీ ఆయిల్స్, వస్త్రాలయ షాపింగ్ మాల్ ) దాతల సహాకారంతో ట్రాఫిక్ నియంత్రణకు 80 బారికేడ్స్ ను అందించారని, వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్దీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహాకరించాలన్నారు. ఈ కార్యక్రమం కు ముందుగా ట్రాఫిక్ పోలీసులు, షో రూమ్ ల యువకులు కలిసి హెల్మెట్ పై అవగాహనకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు మన్సురుద్దీన్ , కిమ్స్ హాస్పిటల్ సీఓఓ డా. సునీల్ కుమార్, జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ సీఈఓ డా. చంద్రశేఖర్, బాలాజీ ఆయిల్స్ అధినేత చక్రవర్తి , వస్త్రాలయ షాపింగ్ మాల్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, ఆర్ ఎస్సై లు పాన్నారు.

## మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి కార్మిక వర్గానికి పిలుపు







మన గళం బెలగల్: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని బెలగల్ నందు ఏఐటియుసి ఆధ్వర్యంలో బెలగల్ మండల సమితి ఏఐటియుసి 105వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా %ూ×ుఖజ% జెండా జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి మల్లికార్జున అధ్యక్షత వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం పూర్వం 1920అక్టోబర్ 31న బొంబాయిలో శ్రామిక వర్గం పండిత్ జవహర్లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్ ,లాలా లజపతిరాయ్ ,సుభాష్ చంద్రబోస్,ఇంద్రజిత్ గుప్తా తదితరులు స్వాతంత్ర పోరాటంలో కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి రక్త తర్పణ గావించి ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గం ప్రముఖ పాత్ర వహించిందని వారన్నారు అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించారు నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను 4కోడ్ లు గా కుదించడం వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం అలాగే కార్మికులందరికీ బానిసలుగా మార్చే చట్టం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులు సమ్మె చేసే అవకాశం లేకుండా వేతనాల పెంపు లేకుండా కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగింది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని వారు అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులన పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆశ అంగన్వాడి మిడ్ డే మీల్స్ మహిళా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని 38 రకాల అమాలి వృత్తులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు ఉన్నవారికి సామాజిక పెన్షన్ కింద నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోయారని వారు అన్నారు గ్రామీణ ప్రాంతాల ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందని ఈ సందర్భంగా తెలియజేశారు కుటుంబ పోషణ కోసం ఆటో కార్మికులకు నెలకు జీవనభృతి ఐదు వేల రూపాయలు ఇవ్వాలని వారు అన్నారు పోరాడి సాధిస్తున్నటువంటి కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాయడం కార్మిక వర్గానికి తీరని ద్రోహం అని వారు అన్నారు కార్మికులు కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక వర్గం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఐ మండల కార్యదర్శి పెద్ద నాగన్న చిన్న నాగన్న పకీరప్ప దుబ్బన్న రామచంద్రుడు భాష తదితరులు పాల్గొన్నారు

## కోడుమూరు నందు ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో శుక్రవారం ఉదయం ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక వేడుకలను హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమం ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మద్దూర్ చిన్న రాముడు ఆవిష్కరించారు. ఈ వేడుకలలో సీపీఐ పట్టణ కార్యదర్శి శేషుకుమార్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు దుళ్ల భాస్కర్, %ూ×ఖీ% జిల్లా అధ్యక్షులు శ్రీరాములు గౌడ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, హమాలీ యూనియన్ నాయకులు బజారి, విశ్వనాథ్,%ూ×ూఖీ% జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, సీపీఐ నాయకులు రామాంజనేయులు, ఈశ్వరయ్య ఆచారి,జీపు డ్రైవర్స్ నాయకులు లక్ష్మన్న, ఖల్ నాయక్ గడ్డం బాషా, మంగలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరద రక్షణ గోడ నిర్మాణం చేపట్టండి





**– మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ కు సీపీఐ వినతి**

మనగళం, నంద్యాల: చామకాలువ, కుందూ నది, మద్దిలేరు వాగుల వెంట రక్షణ గోడను నిర్మించి నంద్యాల పట్టణాన్ని వరద ముప్పు నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా, మున్సిపల్ కమిషనర్ శేషన్నకు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జీరో అవర్లో కౌన్సిలర్ల సమక్షంలోనే వారికి సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పుల్లా నరసింహులు, రామకృష్ణ, పరమేష్ తదితరులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఎం నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి వరద వచ్చిన ప్రతిసారి లోతట్టు ప్రాంతాలైన విశ్వనగర్, సలీం నగర్, శ్యామ్ నగర్, ఎన్జీవోస్ కాలనీ రోడ్డు, సీపీఎం ఆఫీస్ ఏరియా, బయటిపేట, హరిజన పేట, వైఎస్సార్ నగర్ తదితర కాలనీలు పూర్తిగా జలమయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్లతరబడి వరద వచ్చినప్పుడెల్లా ఆస్తి నష్టం, ఒక్కోసారి ప్రాణ నష్టం సైతం జరుగుతూనే ఉందని, రక్షణ గోడను నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. గతంలో సీపీఎం నాయకులు 72 గంటల దీక్ష, 48 గంటల పాటు దీక్ష లతోపాటు అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయితే అప్పటి ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగా మంజూరైన నిధులు సైతం వెనక్కు వెళ్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నంద్యాల పట్టణ ప్రజలు వరద ముంపునకు గురికాకుండా రక్షణ గోడలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

**– నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హామీ ఇచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించారన్నారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.




జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తప్పకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## గోరంట్ల గ్రామంలో గృహ నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలి: ఎంపీడీవో ఏ.సీ. రాముడు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని గోరంట్ల గ్రామంలో గృహ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఏసీ రాముడు కోరారు. శుక్రవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న మంజూరైన గృహాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏసీ రాముడు మాట్లాడుతూ గోరంట్ల గ్రామ పంచాయతీలో లేఅవుట్ కాలనీలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు సంబంధించినటువంటి ఇళ్ల నిర్మాణాల గురించి మాట్లాడుతూ కట్టకుండా నిలిపేసుకున్నటువంటి గృహ నిర్మాణాలను త్వరగా వేగవంతముగా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. మంజూరైన గృహాలకు బిల్లులు విడుదల అయినందున త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని అన్నారు. అదే విధంగా అవసరమైన వారికి పొదుపు సంఘాల





నుంచి లోన్లు గాని, బ్యాంకు దగ్గర నుంచి లోన్ గాని ఏర్పాటు చేయటం కూడా సంబంధిత అధికారులు సిద్ధంగా ఉన్నారని, లబ్ధిదారులు వారికి మంజూరు అయిన ఇళ్లను నిర్మాణం పూర్తిగా చేసుకోవాల్సిందిగా వెల్లడించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చి 2026 వ తారీకు కల్లా ఈ గృహ నిర్మాణాన్ని కూడా పూర్తి కావాలి. పూర్తి అయ్యేలాగా నిర్మాణాలు చేసుకోవాలని లేని యెడల ప్రభుత్వము అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఆర్థికంగా అదనంగా సహాయం అందిస్తుందని, ముందుకు రాని పక్షంలో సంబంధిత లబ్ధిదారులను కూడా సోకాజ్ నోటీసులు ఇచ్చేసి తదుపరి చర్యలు కూడా తీసుకొనబడునని కావున లబ్ధిదారులందరికీ ఇల్లు కట్టుకోవడానికి మంజూరైన వారందరూ కూడా త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకోవాలని వారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు తెలియజేశారు

## బృహస్పతికి కోల్‌కతా మెట్రో ప్రాజెక్ట్ ఆవిష్కరణ

మనగళం, కోల్‌కతా, అక్టోబర్ 31: తూర్పు భారతదేశ రవాణా రంగ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాయబోతున్న కోల్‌కతా మెట్రో ప్రాజెక్ట్ బృహస్పతివారం ప్రారంభం కానుంది. దేశ రాజధానుల తర్వాత అత్యంత బిజీగా ఉండే నగరమైన కోల్‌కతాలో మెట్రో విస్తరణకు ఈ ప్రాజెక్ట్ కీలకంగా మారనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్నారు.

– నగర రవాణాలో విప్లవాత్మక మార్పు

ఈ ప్రాజెక్ట్ పూర్తయితే కోల్‌కతా నగర రవాణా వ్యవస్థలో పెద్ద మార్పు సంభవించనుంది. ట్రాఫిక్ భారాన్ని తగ్గించి, పౌరులకు వేగవంతమైన ప్రయాణ సౌకర్యం అందించడమే లక్ష్యమని రైల్వే మంత్రిత్వశాఖ తెలిపింది. దాదాపు రూ.8,600 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకున్న ఈ మెట్రో ప్రాజెక్ట్ న్యూ గారియా %-% రూబీ %-% జోకా కారిడార్ కలిగి ఉంది. మొత్తం 16.5 కిలోమీటర్ల పొడవునా నిర్మాణం జరగనుంది. అందులో సుమారు 9 కిలోమీటర్లు భూగర్భ మార్గం కాగా, మిగతా భాగం ఎలివేటెడ్ ట్రాక్‌గా ఉంటుంది.

# గోసంరక్షణ మన బాధ్యత





**– ఇస్కాన్ ధర్మప్రచారకులు కీర్తిరాజదాస్**

మనగళం, ఆలూరు : మన సంస్కృతిలో గోవుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉన్నదని, గోసంపదను మన బాధ్యత అని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాసు స్వామి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలూరులోని శ్రీ సాయిబాబా మందిరంలో గత నాలుగు రోజులుగా ధార్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య సాగాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనం చేశారు. నాల్గవరోజు శుక్రవారం గోమాతకు పూజలు నిర్వహించి భక్తులందరితో ఈ దేశానికి, ధర్మానికి మూలాధారమైన గుడిని, గోవులను రక్షించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హిందూధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, ఆలయ కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, వై. వీరభద్ర గౌడ్, పి.రామాంజనేయరెడ్డి, ఒ.వీరభద్ర గౌడ్, విశ్వహిందూ పరిషత్తు మఠమందిర ప్రముఖ్ భరత్ కుబేర, కమిటీ సభ్యులు బి.ఎర్రిస్వామి, జె. మల్లికార్జున, ఎస్.బి. శ్రీనివాసులు, బి. సూర్యనారాయణ, బి. రఘునాథ్ రెడ్డి, కె.లోకన్న గౌడ్, జె.సిద్ధ లింగయ్య స్వామి, బి. మల్లికార్జున, ఎం నాగేంద్రయ్య అర్చకులు జె.ఎర్రి స్వామి, నాగభూషణం స్వామి, వెంకటేశ్వర్లుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహాదేవుడికి ఉయ్యాల సేవ




మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (31.10.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (31.10.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోక కల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచా మృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో కోటి సంతకాల సేకరణ





మన గళం బెలగల్: ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) విధానాన్ని అడ్డుకునేందుకు అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేద్దామని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో శుక్రవారం సి బెలగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోలకల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ-కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసన తెలియజేస్తున్నారన్నారు. నవంబర్ 11న నిర్వహించే కోడుమూరు నియోజవర్గ కేంద్రంలో ప్రజా ఉద్యమంలో పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్రంలో వైద్య రంగం ఊపిరి తీస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. రాష్ట్రంలో వైద్యాన్ని అమ్ముకునేలా చంద్రబాబు పాలన ఉందని మండిపడ్డారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రైవేటుపరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్రస్ లేని కంపెనీలకు విలువైన భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు.ఇప్పటికే పీహెచ్‌సీ వైద్యుల సమ్మెతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు బంద్ అయ్యాయని, ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో మెడికల్ ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటానికి ఇతర పార్టీలు కూడా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**అందరం కలిసికట్టుగా పని చేద్దాం. - మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ**

నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అందరం కలిసికట్టుగా వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మునెప్ప, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, డాక్టర్స్ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ హరోన్, బూత్ కమిటీ జిల్లా కార్యదర్శి తులసి రెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పులి రాజు, సి బెలగల్ మండలం ట్రెజరర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ చంటన్న, రామచంద్రారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రామాంజనేయులు, సి బెలగల్ మండల ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు నాగేష్, ఎస్ సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, మండల కార్యదర్శి శేఖర్, వైఎస్ఆర్ సీపీ మండల ఉపాధ్యక్షులు మహానంది, బాలరాజు , దామోదర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య కళారాదనములో భాగంగా తెనాలి వారిచే సాంప్రదాయం నృత్యం



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (31.10.2025) శ్రీ శివాని నృత్య కళానికేతన్, తెనాలి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, ఆనందనర్తన గణపతి, శంకరా శశిధర, ఓం నమశ్శివాయ, కాలభైరవాష్టకం, ఈశ్వరా పరమేశ్వరా తదితర గీతాలకు, అష్టకాలకు గగనశ్రీ, మాన్యశ్రీ, పావని, ప్రణతి, వైష్ణవి, భవాని తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# (ఎం జె పి ఏ పి) బి సి స్కూల్ విద్యార్థులు పరిశ్రమ సందర్శన




మనగలం : సున్నిపెంట :నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలోని ఎం జె పి ఏ పి బీ సి డబ్ల్యు ఆర్ స్కూల్ నందు చదువుతున్నటువంటి పదవతరగతి తొమ్మిదో తరగతి విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా ఎలక్ట్రాని క్స్ చదివే విద్యార్థులు పాలిటెక్నిక్ కాలేజీ సందర్శించడం జరిగింది. ఈ పాలిటెక్నిక్ లో విద్యుత్కు సంబంధించిన వివిధ ఎలక్ట్రికల్ ల్యాబ్లు ఎలక్ట్రానిక్ లాబులు వాటి భాగాలు మొదలైన వాటి గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్కు చెందిన మహమ్మద్ఇర్షాద్ గారు ఈ విద్యుత్ విభాగాల పైన ఎలక్ట్రానిక్స్ పరికరాల పైన పిల్లలకి పిల్లలకు అవగాహనను కల్పించారు ఈ కార్యక్రమం పై ప్రిన్సిపాల్ బి జవహర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుతాయని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలోవృత్తి విద్య ఉపాధ్యాయులు టి శంకర్ రావు ,ఎం శ్రీనివాసులు, ఎస్ మల్లికార్జున్, కే రాజశేఖర్, స్కూల్ స్టాఫ్, పాల్గొన్నారు.

# కేంద్రం కొత్త పెట్టుబడి పథకం




మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: వృద్ధులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారింది. ఈ పథకం కింద ఒక్కసారి పెట్టుబడి చేస్తే ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంది. ఉదాహరణకు, ఒకరు రూ.30 లక్షలు ఈ పథకంలో జమ చేస్తే నెలకు సుమారు రూ.20,500 వడ్డీగా పొందవచ్చు. వడ్డీ రేటు ప్రస్తుతం సంవత్సరానికి 8.2 శాతం ఉండటంతో, ఈ పథకం స్థిరమైన ఆదాయం కోరే రిటైర్డ్ ఉద్యోగులు, వృద్ధులకు ఒక మంచి ఆప్షన్‌గా మారింది. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌లో 60 ఏళ్లు దాటిన వారు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రభుత్వ భరోసా కలిగిన ఈ పథకంలో పెట్టుబడి చేసిన మొత్తం సురక్షితంగా ఉండటమే కాకుండా, ప్రతి మూడు నెలలకు వడ్డీ చెల్లింపులు లభిస్తాయి. దీని గరిష్ట పెట్టుబడి పరిమితి రూ.30 లక్షలు కాగా, కనీసం రూ.1,000తో ప్రారంభించవచ్చు. ఈ పథకానికి లాక్ఇన్ పీరియడ్ ఐదు సంవత్సరాలు. అవసరమైతే ఈ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించుకోవచ్చు. నిపుణుల ప్రకారం, ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో వడ్డీ రేట్లు మారుతూ ఉండటంతో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల కంటే ఈ పథకం లాభదాయకంగా ఉందని చెబుతున్నారు. అంతేకాదు, ఆదాయపు పన్ను చట్టంలోని 80%జ% సెక్షన్ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందే అవకాశం కూడా ఉంటుంది. వృద్ధుల జీవితంలో ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఎప్రస్తుతం దేశవ్యాప్తంగా పోస్టాఫీసులు, జాతీయ బ్యాంకులు ఈ పథకాన్ని అందిస్తున్నాయి. పెట్టుబడి చేసినవారు వడ్డీని నెలనెలా తమ ఖాతాలోనే పొందవచ్చు. ప్రభుత్వ భరోసా ఉన్నందున రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం పొందాలనుకునే వారికి ఇది సరైన మార్గమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం మీద, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వృద్ధుల ఆర్థిక భద్రతకు నిజంగా గొప్ప అవకాశంగా మారింది.

# సీసీఐ తేమ పరీక్షల మిషన్లలో అనుమానాలు : ఆదూరి విజయ్ కృష్ణ



మనగళం, ఆదోని పరిధిలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు తేమ శాతం పరీక్షలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ స్థానికంగా ఉన్న ఎన్‌డీబీఎల్ ఫ్యాక్టరీలో ఆకస్మిక సందర్శన నిర్వహించారు. పర్యటనలో తేమ శాతం పరీక్షించే యంత్రాలు (మాయిష్టర్ టెస్టింగ్ మిషన్స్) సరిగ్గా పనిచేయడం లేదని రైతులు వెల్లడించారు. ఈ అంశంపై వైస్ చైర్మన్ గారు తీవ్రంగా స్పందిస్తూ, “సీసీఐ అధికారులు ఏవైనా అక్రమాలకు పాల్పడితే క్షమించేది లేదు, అవసరమైతే సెంట్రల్ విజిలెన్స్ అధికారుల ద్వారా దాడులు నిర్వహిస్తాం” అని హెచ్చరించారు. అలాగే, తేమశాతం పరీక్షించే యంత్రాల్లో జీరో తప్పనిసరిగా చూపించాల్సిందిగా స్పష్టం చేశారు. జీరో సరిగా లేకపోతే వెంటనే రైతులు తనకు సమాచారం అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ రైతులకు హామీ ఇస్తూ, “రైతులను మోసం చేసే, అన్యాయం చేసే లేదా అక్రమాలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టము. రైతు సంక్షేమమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. “కేంద్ర ప్రభుత్వం రైతుల లాభాపేక్షే ప్రధాన లక్ష్యంగా సీసీఐ విధానాలు అమలు చేస్తోంది. ప్రతి రైతు న్యాయమైన ధర, పారదర్శక పరీక్షలతో లాభం పొందేలా చర్యలు తీసుకుంటాం” అని అన్నారు.

# ఎడవల్లి కాశినాయన ఆశ్రమంలో కోనేరు నిర్మాణానికి భూమి పూజ ఘనంగా

## - భక్తుల సౌకర్యార్థం కొత్త అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం





మనగళం, పెద్ద దోర్నాల, అక్టోబర్ 31: ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం పరిధిలోని ఎడవల్లి గ్రామం వద్ద కర్నూలు గుంటూరు జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ కాశినాయన ఆశ్రమంలో శుక్రవారం కోనేరు నిర్మాణ పనులకు ఘనంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది.
వేదమంత్రోచ్చారణల మధ్య పవిత్ర వాతావరణంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మాజీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, కాశినాయన ఆశ్రమం స్థానిక భక్తుల భక్తి%-%భావాలకు ప్రతీకగా నిలుస్తోందని, కోనేరు నిర్మాణం ద్వారా ఆశ్రమ సౌందర్యం, భక్తులకు కలిగే సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. ఆశ్రమ స్వామీజీ వాసుదేవ చారి మాట్లాడుతూ, “భక్తులు, యాత్రికులు దేవతామూర్తులను దర్శించే ముందు స్నానమాచరించడానికి సదుపాయం అవసరం ఉన్న నేపథ్యంలో కోనేరు నిర్మాణం ప్రారంభించాం. పశు%-%పక్ష్యాధులకూ త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్ చేపట్టాం” అని తెలిపారు. సాంప్రదాయం ప్రకారం కోనేరు నిర్మాణం ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యమున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎడవల్లి గ్రామ ప్రజలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. గ్రామస్థులు ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిన్నగుడిపాడు విఆర్‌ఓ వెలిదండ నాగేశ్వరరావు, ఎడవల్లి మాజీ సర్పంచ్ ఎక్కంటి పోలిరెడ్డి, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, ఆశ్రమ భక్తులు, సేవకులు తదితరులు పాల్గొన్నారు. కోనేరు నిర్మాణ భూమి పూజలో పాల్గొంటున్న టిడిపి మాజీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, స్వామీజీ వాసుదేవ చారి మరియు ఇతరులు.

# ఆధార్ టు బ్యాంక్ రూల్స్.

మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: నవంబర్లో ఆర్థికపరంగా కొన్ని ముఖ్యమైన మార్పులు అమల్లోకి రానున్నాయి. ఆధార్ అప్డేట్ ఛార్జీల నుంచి బ్యాంక్ నామినేషన్ల వరకూ కీలక మార్పులు చోటు చేసకోబోతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన బ్యాంకింగ్ సవరణ చట్టం కారణంగా బ్యాంక్ ఖాతా నామినీలకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.ఆధార్ అప్డేట్ ఛార్జీలు ఆధార్ కార్డుల్లో వివరాలను అప్డేట్ చేసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ప్రకటించిన కొత్త నిబంధనలు రేపటి నుంచి (నవంబర్ 1) అమల్లోకి రానున్నాయి. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబరు వంటి వ్యక్తిగత వివరాలను ఇంటినుంచే ఆన్లైన్లో సులభంగా అప్డేట్ చేసుకోవచ్చు. ఫింగర్ ప్రింట్లు, ఫొటో వంటి అప్డేట్ల కోసం మాత్రం ఆధార్ సేవా కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాల్సి ఉంటుంది.

# జెమీమా అద్భుతంగా ఆడింది



మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31:సొంతగడ్డపై జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచకప్లో సెమీ ఫైనల్ మ్యాచులో భారత అమ్మాయిలు అదరగొట్టిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాపై సంచలన బ్యాటింగ్తో భారత మహిళా జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ పై క్రికెట్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈ విజయంపై టీమ్ ఇండియా స్టార్ విరాట్ కోహ్లీ కూడా స్పందించారు. భారత జట్టు ఆసీస్పై అద్భుత విజయం సాధించిందని కొనియాడారు. ఈ మేరకు జెమీమా ప్రదర్శనను ప్రశంసించారు. 'ఆస్ట్రేలియా లాంటి బలమైన ప్రత్యర్థిపై మన జట్టు అద్భుతమైన విజయం సాధించింది. ఈ బిగ్ గేమ్లో జెమీమా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అమ్మాయిలు గొప్ప ప్రదర్శన చేశారు. ధైర్యం, నమ్మకం, ఆత్మవిశ్వాసానికి ఇది నిజమైన ప్రతిరూపం. వెల్డన్, టీమ్ ఇండియా..!' అని కోహ్లీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది. గ్రూప్ దశలో అభిమానులు ఆశించిన స్థాయిలో ఆడలేక తడబడ్డ భారత్.. కీలక సెమీస్ పోరులో మాత్రం అంచనాలకు మించి దుమ్మురేపింది. నవీ ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన రెండో సెమీస్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో మట్టికరిపించి 8 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత సగర్వంగా ఫైనల్ చేరింది. ఆసీస్ నిర్దేశించిన 339 పరుగుల రికార్డు ఛేదనను భారత్.. మరో ఆరు తొమ్మిది బంతులు మిగిలుండగానే 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది. ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్ (134 బంతుల్లో 127 నాటౌట్, 14 ఫోర్లు) తన కెరీర్లోనే మరుపురాని శతకంతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.

# భారత్ బ్యాటింగ్ కుప్పకూలింది



మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి భారత బ్యాటింగ్ ఘోరంగా కుప్పకూలింది. రెండో టీ20 మ్యాచ్లో టీమిండియా మొదటి నుంచే తడబడింది. ఆరంభ బ్యాట్స్మన్లు వరుసగా ఔట్ కావడంతో ఒత్తిడిలో పడింది. ఒక్క అభిషేక్ శర్మ మాత్రమే ధైర్యంగా పోరాడాడు. మిగతా ఆటగాళ్లు సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. మొత్తం 8 మంది బ్యాటర్లు రెండంకెల స్కోర్ చేరుకోలేకపోవడం టీమిండియా వైఫల్యానికి ప్రధాన కారణమైంది. హేజిల్వుడ్, స్టార్క్, జంపా బౌలింగ్ ముందు భారత బ్యాటర్లు పూర్తిగా లొంగిపోయారు. కేవలం అభిషేక్ శర్మ (68) మాత్రమే ప్రతిఘటన చూపాడు. అతడు క్రీజ్లో నిలబడి నాలుగులు, సిక్సర్లు బాదుతూ జట్టును గౌరవప్రదమైన స్కోర్ దిశగా నడిపించేందుకు యత్నించాడు. కానీ మిగతా ఆటగాళ్ల నుంచి ఎలాంటి మద్దతు రాకపోవడంతో భారత్ 125 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్తో భారత బ్యాటింగ్ను చిత్తు చేశారు. ముఖ్యంగా జంపా కీలక సమయంలో వికెట్లు సాధించి మ్యాచ్ను ఆస్ట్రేలియా వైపు మలిపాడు. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆస్ట్రేలియా సుస్థిర ఆరంభం సాధించింది. ఫించ్, వార్నర్ జాగ్రత్తగా ఆడుతూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఫలితంగా ఆస్ట్రేలియా సులభ విజయంతో సిరీస్లో ఆధిక్యం సాధించింది. ఈ పరాజయంతో భారత్ సిరీస్లో వెనుకబడి, రాబోయే మూడో టీ20లో గెలిచి సమం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఆసీస్తో రెండో టీ20..



మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: మెల్బోర్న్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్లో ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేయనున్నది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నది. ఆస్ట్రేలియా జట్టులో ఒక మార్పు జరిగింది. జోష్ ఫిలిప్ స్థానంలో మాట్ షార్ట్ను తీసుకున్నారు. అయితే ఫస్ట్ టీ20లో ఆడిన జట్టుతోనే టీమిండియా బరిలోకి దిగుతున్నది. సూర్యకుమార్ నేతృత్వంలోని భారత బృందం ఎటువంటి మార్పులు చేయలేదు. క్యాన్బెరాలో జరిగిన తొలి టీ20 వర్షార్పణమైన విషయం తెలిసిందే. ఆసీస్, భారత్ మధ్య మొత్తం అయిదు టీ20 మ్యాచ్లు జరగనున్నాయి.

# కేకేఆర్లోకి రోహిత్ శర్మ ఎంట్రీ

మనగళం, ముంబై: ఐపీఎల్ ప్రపంచంలో మరో సంచలన మార్పు చోటుచేసుకుంది. గత పదేళ్లుగా ముంబై ఇండియన్స్ జట్టుకు కెప్టెన్గా సేవలందించిన స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ ఇక ఆ జట్టులో లేరు. రిటెన్షన్ డెడ్లైన్ ముగిసేలోపే ముంబై ఇండియన్స్ రోహిత్ను రిటైన్ చేయకపోవడం అభిమానులను షాక్కు గురి చేసింది. ఈ నిర్ణయం నేపథ్యంలో రోహిత్ కొత్త జట్టుగా కోల్కతా నైట్రైడర్స్ను ఎంచుకున్నట్లు సమాచారం. అతని కేకేఆర్ ఎంట్రీ దాదాపుగా "కన్ఫామ్" అయినట్టే లీగ్ వర్గాలు వెల్లడించాయి. రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్కు ఐదు టైటిల్స్ అందించిన విజయవంతమైన కెప్టెన్. 2013లో కెప్టెన్ పదవి చేపట్టి జట్టును గెలుపు దిశగా నడిపిన ఆయన, ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన నాయకుల్లో ఒకరిగా నిలిచాడు. అయితే ఇటీవల సీజన్లలో జట్టు ప్రదర్శన పడిపోవడం, కొత్త టాలెంట్కు అవకాశం ఇవ్వాలన్న ఆలోచనతో మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక కేకేఆర్ మాత్రం రోహిత్ రాకపై భారీ ఆశలు పెట్టుకుంది. శ్రేయస్ అయ్యర్ గాయాల కారణంగా సతమతమవుతున్న జట్టుకు రోహిత్ అనుభవం, కెప్టెన్సీ నైపుణ్యం పెద్ద బలం అవుతుందని యాజమాన్యం భావిస్తోంది. రోహిత్%–%రస్సెల్%–%సునిల్ నరైన్ త్రయం కలయికతో జట్టు సరికొత్త శక్తిని సంతరించుకోనుంది. ముంబై ఇండియన్స్ అభిమానులు మాత్రం తమ ప్రియతమ కెప్టెన్ వెళ్లిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో "ధన్యవాదాలు రోహిత్", "ఎప్పటికీ మా హిట్మ్యాన్" అంటూ పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కేకేఆర్ అభిమానులు "కొత్త కెప్టెన్ %–% కొత్త కలలు" అంటూ ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

# జెమీమా ధైర్యాన్ని ప్రశంసించిన ఆసీస్ కెప్టెన్



మనగళం, ముంబై అక్టోబర్ 31: మహిళల ప్రపంచ కప్లో టీమిండియాను ఫైనల్లోకి తీసుకెళ్లిన జెమీమా రోడ్రిగ్స్పై ప్రశంసలు కురిపించింది ఆస్ట్రేలియా కెప్టెన్ అలెస్సా హీలే. రోడ్రిగ్స్ ప్రదర్శించిన మానసిక తెగువ అసాధారణమైందన్నారు. సెమీస్లో నిజమైన ఆస్ట్రేలియన్ల తరహాలో తమ జట్టు ఆడలేకపోయినట్లు చెప్పిందామె. జెమీమా వన్డేల్లో మూడవ సెంచరీ నమోదు చేసింది. ఆసీస్తో జరిగిన సెమీస్లో 127 రన్స్ చేసి అజేయంగా నిలిచింది. జెమీమా అద్భుతమైన ఇనింగ్స్తో ఆసీస్ విసిరిన 339 రన్స్ టార్గెట్ను ఇండియా ఛేధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆసీస్ కెప్టెన్ హీలే మాట్లాడుతూ.. చివరి నాలుగైదు ఓవర్ల వరకు కూడా ఆటలో పట్టు ఉందని, కానీ ఆ తర్వాత చేజారిందన్నారు. జెమీమా అద్భుతంగా ఆడినట్లు ఆమె కితాబు ఇచ్చింది. ప్రత్యర్థిపై వత్తిడి తేవడంలో జెమీమా సక్సెస్ అయినట్లు పేర్కొన్నది. జెమీమా ఈ మ్యాచ్లో రెండుసార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నది. 82, 106 వ్యక్తిగత పరుగుల వద్ద ఆమె ఇచ్చిన క్యాచ్లను ఆస్ట్రేలియన్లు వదిలేశారు. క్యాచ్లను వదిలేయడం వల్ల తమకు నష్టం జరిగిందని హీలే పేర్కొన్నది. కానీ జెమీమా చాలా అద్భుతంగా ఆడిందని, జట్టుకు విజయాన్ని అందించాలన్న మానసిక స్థైర్యంతో ఆమె ఇన్నింగ్స్ ను నిర్మించినట్లు చెప్పింది.

అసాధారణ రీతిలో తన మనోనిబ్బరాన్ని ప్రదర్శించినట్లు జెమీమాను హీలే పొగిడింది. ఆమెకు ఫుల్ క్రెడిల్ ఇస్తున్నట్లు చెప్పింది. డ్రాప్ క్యాచ్లతో మ్యాచ్ స్వరూపం మారిపోయినట్లు పేర్కొన్నది. సెమీఫైనల్ వత్తిడా లేక ఏకాగ్రత లేకపోవడమా, ఇంకేదైనా కారణం కావొచ్చు అని హీలే పేర్కొన్నది. ఆ పిచ్పై రాత్రి పూట బ్యాటింగ్ చాలా ఈజీగా మారినట్లు చెప్పింది. హర్మన్ప్రీత్, జెమీమా మధ్య ఏర్పడిన 167 పరుగుల భాగస్వామ్యం పట్లకు తనకు ఎటువంటి టెన్షన్ పుట్టలేదని, కానీ తమ బౌలర్లు సరైన సమయంలో వికెట్లు తీయలేకపోయినట్లు పేర్కొన్నది. హర్మన్, జెమీమా అద్భుతంగా ఆడారని, హర్మన్ ఆటలో పరిణితి ఉందని, ఆదివారం జరిగే ఫైనల్లో హర్మన్ రాణిస్తుందని హీలే ఆశాభావం వ్యక్తం చేసింది.

# హాకీ వదిలేసి క్రికెట్ వైపు..




మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: ప్రతి క్రికెటర్ కెరీర్లో కొన్ని చిరస్మరణీయ ఇన్నింగ్స్లు ఉంటాయి. వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో అది కూడా అదే నాకౌట్ పోరు శతకంతో జట్టును గెలిపిస్తే ఆ క్రికెటర్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది. ఇప్పుడు జెమీమా రోడ్రిగ్స్ పేరు దేశమంతా మార్మోగిపోతోంది. ఈ బక్కపలచటి అమ్మాయి గురువారం ఆస్ట్రేలియాపై చెలరేగిన తీరు అద్భుతమంటే అతిశయోక్తి కాదు. మహారాష్ట్రకు చెందిన జెమీమా.. తన సొంతమైదానంలో చెలరేగిపోయి అసాధ్యమనుకున్న లక్ష్యాన్ని కరిగించడంలో కీలకపాత్ర పోషించింది. ప్రస్తుతం 'టాక్ ఆఫ్ ది వరల్డ్ కప్' అయిన తన ఆటే కాదు అభిరుచులు కూడా ఘనమేనండోయ్. సోషల్మీడియాలో చురుకుగా ఉండే తను నాకౌట్ విజయాన్ని ఆస్వాదిస్తోంది.అంతర్జాతీయ క్రికెట్లో సెంచరీ ప్రతి ఒక్కరికి ఎంతో ప్రత్యేకం. అలాంటిది వరల్డ్ కప్లో నాకౌట్ పోరులో శతకం అంటే మామూలు విషయం కాదు. అది కూడా ఛేజింగ్లో ఒత్తిడిని ఓడిస్తూ జట్టును గెలిపించే సెంచరీ కొట్టాలంటే దమ్ముండాలి. డీవై పాటిల్ స్టేడియంలో జెమీమా రోడ్రిగ్స్ గురువారం రాత్రి ఆస్ట్రేలియాపై అలాంటి దమ్మున్న ఇన్నింగ్సే ఆడింది. యావత్ భారతావని ఆశల్ని మోస్తూ క్రీజులోకి వెళ్లిన తను.. కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్తో 167 పరుగుల భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేసింది.కెప్టెన్ ఔటైనా తన పని ఇంక ముగిలేదన్నట్టు.. టెయిలెండర్లతో కీలక రన్స్ రాబట్టి టీమిండియా విజయంలో కీ రోల్ పోషించింది. చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన జెమీమా.. మ్యాచ్ అనంతరం భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయింది. ఇది కలా? నిజమా? అని నమ్మలేకపోయిన తను భావితరాలకు స్ఫూర్తి నింపే ఆటతో అందరి మనసులు గెలుచుకుంది.

తండ్రే తొలి గురువు

ముంబైలోని క్రిస్టియన్ కుటుంబంలో పుట్టింది జెమీమా. చిన్నప్పటి నుంచి మంచి అథ్లెట్ అయిన తను చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ కనబరిచేది. క్రికెట్తో పాటు హాకీ కూడా ఆడేది. ఆమె ఆసక్తులను గమనించిన తండ్రి ఇవాన్ రోడ్రిగ్స్ ప్రోత్సహించారు. అయితే.. మొదట్లో హాకీని సీరియస్గా తీసుకున్న తను మహారాష్ట్ర తరఫున జాతీయ స్థాయి టోర్నీలు ఆడింది. అన్నట్టు జెమీమాకు తొలి క్రికెట్ కోచ్ ఆమె తండ్రే. ఆయన తర్ఫీదుతో జూనియర్ స్థాయిలో అదరగొట్టిన జెమీమా.. అండర్ 17, అండర్ -19 టోర్నీల్లో సత్తా చాటి జాతీయ సెలెక్టర్ల దృష్టిలో పడింది.

# క్వార్టర్స్లో అడుగుపెట్టిన జార్జి, లక్ష్య

మనగళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 31: ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు అద్భుత ఫామ్లో కొనసాగుతున్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో జార్జి, లక్ష్య సేన్ ఇద్దరూ క్వార్టర్ ఫైనల్స్కు అర్హత సాధించి దేశానికి గౌరవం తీసుకొచ్చారు. ప్రీక్వార్టర్ మ్యాచ్లో జార్జి తన అద్భుత ఆటతీరు ప్రదర్శిస్తూ మలేషియా ఆటగాడిని 21–16, 22–20తో మట్టికరిపించాడు. సర్వీస్లో దూకుడు చూపుతూ, నెట్ వద్ద చురుకుదనం ప్రదర్శించిన జార్జి రెండో గేమ్లో కాస్త ఒత్తిడి ఎదుర్కొన్నప్పటికీ, తన సమతుల్యతను నిలబెట్టుకొని గెలుపును సాధించాడు. మరోవైపు లక్ష్య సేన్ తన మ్యాచ్లో చైనీస్ ప్రత్యర్థిని 18–21, 21–17, 21–15 తేడాతో ఓడించాడు. తొలి గేమ్ కోల్పోయిన తర్వాత లక్ష్య ధైర్యంగా తిరిగి బౌన్స్బ్యాక్ అయ్యాడు. స్మాష్లు, కౌర్ట్ కవరేజీలో తన నైపుణ్యాన్ని చూపిస్తూ చివరి రెండు గేమ్లలో ఆధిపత్యం చెలాయించాడు. ఈ విజయాలతో జార్జి, లక్ష్య ఇద్దరూ క్వార్టర్స్లో అడుగుపెట్టారు. ఇప్పటివరకు ఈ సీజన్లో మంచి ఫారమ్లో ఉన్న ఈ ఇద్దరు ఆటగాళ్లు, కఠినమైన పోటీదారులను ఎదుర్కోడానికి సిద్ధమవుతున్నారు. భారత బ్యాడ్మింటన్ అభిమానులు ఈ విజయాలతో ఉత్సాహంలో మునిగిపోయారు. క్వార్టర్ ఫైనల్లో కూడా ఈ జంట అదే రీతిలో ఆడితే, భారత్కు మరిన్ని మెడల్స్ దిశగా మార్గం సుగమమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310